www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 11 మే 2025
5
అన్నమయ్య

జిల్లా వాసుల క్షేమానికి మంత్రి చొరవ

ప్రజాశక్తి రాయచోటి : కాశ్మీర్, పరిసర యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న అన్న మయ్య జిల్లా వాసులు ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగుల క్షేమం కోసం రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అత్యవసర చర్యలు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వంతో, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ, అక్కడ చిక్కుకున్న తమ జిల్లా వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారి స్వగృహాలకు సురక్షితంగా రప్పించేందుకు యుద్ధ ప్రాధాన్యతతో ప్రయత్నిస్తున్నారు.వారి కుటుంబ సభ్యులు, బంధువులు రాయచోటిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సంప్రదించి, తమ బాధితుల వివరాలను (పేరు, వయసు, ఉద్యోగం,విద్య, ఫోన్ నంబర్, కాశ్మీర్‌లో ఉన్న స్థలం) అందించాలని తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో ఏ ఒక్కరినీ అలా వదిలిపెట్టేది లేదని, ప్రభుత్వ సాయంతో ప్రతి ఒక్కరినీ సురక్షితంగా ఇంటికి రప్పించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి తెలిపారు.వివరాలకు 9985879339, 7013129566, 8099666970, 9966 466424,8688117364లలో సంప్రదించాలని కోరారు.

పసుపు ధర పతనం

- పెరుగుతున్న పెట్టుబడి
- పరేషాన్‌లో రైతులు
- గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయని ప్రభుత్వం
- మహారాష్ట్ర శాంగ్లీకి తరలిస్తున్న వైనం

ప్రజాశక్తి - చాపాడు

దేశంలోని ముఖ్యమైన వ్యవసాయ ఉత్పత్తుల్లో పసుపు ఒకటి. దేశీయ వినియోగంతో పాటు కొన్ని వేల టన్నులను విదేశాలకు ప్రతి సంవత్సరమూ ఎగుమతి చేస్తున్నారు. పసుపును ప్రధానంగా మందుల తయారీలో, రంగులలో, సౌందర్య సాధనాలలో, అధికంగా ఉపయోగిస్తారు. భారతీయ సంస్కృతిలో పసుపునకు మంచి స్థానం ఉంది. ప్రతి కార్యక్రమంలో పసుపును తప్పక వాడతారు. పసుపు సాగులో భారతదేశం ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉంది. ఉత్పత్తిలో 80 శాతం వరకు మన దేశానిదే. దేశీయ ఉత్పత్తిలో 40 శాతం వాటా మన ఆంధ్రప్రదేశ్‌ది. మన రాష్ట్రంలో గతంలో సుమారు 16 800 హెక్టార్లలో పసుపు సాగు చేస్తూ 146000 మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించేవారు .అది కూడా కడప, గుంటూరు జిల్లాల్లో పసుపు సాగు సాగు చేసేవారు .

ఉమ్మడి జిల్లాలో పసుపు సాగు..

కడప జిల్లాలోని 21 మండలాల్లో 12,500 ఎకరాల్లో రైతులు పసుపు0 సాగు చేసేవారు. గత ఏడాది ఉమ్మడి కడప జిల్లాలో మండలాల వారీగా పసుపు సాగును పరిశీలిస్తే మైదుకూరులో 1114 ఎకరాలు దువ్వూరులో533, చాపాడులో 273, ఖాజీపేటలో 530, బి. మఠంలో 78 ,సికె దిన్నెలో 413 ఎకరాలు, పెండ్లిమర్రిలో 62 ,మైలవరంలో 175 ,జమ్మలమడుగులో 90, కాశీనాయనలో 183, పోరుమామిళ్లలో 235, కలసపాడ లో 75 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఒంటిమిట్టలో 210, సిద్ధవటంలో 330, నందలూరులో 98, చిట్వేలు 134, పుల్లంపేటలో 395, ఓబులవారిపల్లిలో 19, రాజంపేటలో 142, రైల్వేకోడూరులో 48, రాజుపాలెంలో 40 ఎకరాలలో సాగైంది. ప్రతి ఏడాది సాగు ఖర్చులు పెరగడం, దిగుబడి తగ్గడంతో జిల్లాలో ఏటా వందల ఎకరాలు పసుపు సాగు తగ్గుతుంది. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 4800 ఎకరాల్లో మాత్రమే పసుపు పంట సాగైంది. ముఖ్యంగా మైదుకూరు, దువ్వూరు, చాపాడు ,ఖాజీపేట మండలంలో సాగుకు రైతులు అనాశక్తి చూపుతున్నారు.

అమలు కాని గిట్టుబాటు ధర...

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సిఎసిపి వారు పసుపు పంటకు కనీస మద్దతు, గిట్టుబాటు ధరలు నిర్ణయించడం లేదు. జిల్లా లోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో పసుపు పంటకు మార్కెట్ సౌకర్యం ఉంది. మన రాష్ట్రంలో మన జిల్లాతో పాటు దుగ్గిరాల మార్కెట్ యార్డులో అమ్మకాలు నిర్వహిస్తారు. ధరల నిర్ణయం పూర్తిగా వ్యాపారస్తులదే. పసుపు గ్రేడింగ్ అధికారులు మాత్రం నామమాత్రంగా అందుబాటులో ఉంటున్నారు. సరైన గిట్టుబాటు ధరలు వచ్చేంతవరకు నిల్వ ఉంచుకునేందుకు నిల్వ సౌకర్యం అందుబాటులో లేదు. రెండు సంవత్సరాల కిందట ప్రభుత్వం రూ. 6850 గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వ ఆధ్వర్యంలో పసుపు పంటను కొనుగోలు చేశారు. గత ఏడాది రైతులే స్వచ్ఛందంగా అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులు పూర్తిగా అమ్మకాలు చేపట్టిన తర్వాత చివరలో ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనుగోలు చేపట్టి చేతులు దులుపుకుంది. ఈ ఏడాది ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎండు పసుపును కొనుగోలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేపట్టలేదు. రైతులు మాత్రం క్వింటాకు ఈ ఏడాది ప్రారంభంలో రూ.12వేల వరకు ధరలు పలికాయి. ప్రస్తుతం ధరలు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం రూ.10వేలకు తగ్గాయి. విత్తన పసుపు కూడా క్వింటా రూ.5వేలు మాత్రమే పలుకుతున్నాయి.

పసుపు కొమ్ములను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న రైతులు

తగ్గుముఖం పడుతున్న సాగు..

దువ్వూరు మండలంలో పసుపు పంట సాగును గమనిస్తే 2018 -2019లో 2500 ఎకరాలు మండలంలో పసుపు పంట సాగు చేయగా ,2019- 2020లో 1800 ఎకరాలు సాగు చేశారు. 2020-2021లో 900 ఎకరాల్లో పసుపు పంట సాగు చేశారు. 2021-2022లో 550 ఎకరాలు పసుపు పంట సాగు కాగా 22-23లో 533ఎకరాలలో సాగు అయినట్లు ఉద్యానవన శాఖ అధికారులు తెలుపుతున్నారు. జిల్లెల్ల, కానగూడూరు ,పెద్ద జొన్న వరం, రామ సాయి నగర్, గుడిపాడు, భీమునిపాడు, రామాపురం, వెంకుపల్లి, సి.ఎస్ పల్లి, మది రేపల్లె, సంజీవ రెడ్డిపల్లి ప్రతి సంవత్సరం పసుపు పంట తగ్గుతూ వస్తుందని ఉద్యానశాఖ అధికారులు తెలుపుతున్నారు. పసుపు పంట దిగుబడి తగ్గుతుందని గిట్టుబాటు ధర లేకపోవడం వలన నష్టాలు వస్తున్నాయని అందువల్లనే వేరే పంటలపై మొగ్గుచూపుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మద్దతు ధర రూ.12 వేల నుండి 13వేల వరకు కేటాయించాల్సిందిగా పసుపు పండించే రైతులు కోరుకుంటున్నారు.

సాగు ఖర్చులు అధికం..

పసుపు పంట సాగుకు ఎకరాకు రూ. 80 నుంచి రూ లక్ష వరకు ఖర్చు అవుతుంది. దిగుబడి మాత్రం 30 నుంచి 35 క్వింటాళ్లు మాత్రమే వస్తుంది. ప్రస్తుతం ఉన్న ధరలకు సాగు ఖర్చులు కూడా రావడం లేదు. రూ. 12వేల వరకు పసుపు పంటకు ధరలు ఉంటే ఖర్చులు పోను కాస్త మిగులుతుంది .ప్రభుత్వం పసుపు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి.

-రామసుబ్బారెడ్డి, రైతు , సీతారామపురం.

శాంగ్లీ మార్కెట్‌కు తరలిస్తున్నాం..

స్థానికంగా వట్టి పసుపు సరైన ధరలు లేకపోవడంతో మహారాష్ట్ర సంఘీ మార్కెట్ కు పసుపు తరలించేందుకు సిద్ధపడుతున్నాం. శాంగ్లీ మార్కెట్‌లో ఎలాంటి షరతులు లేకుండా క్వింటా రూ. 12వేలు ధర పలుకుతుంది. గతంలో నాలుగు నుంచి ఐదు ఎకరాలలో పసుపు పంటను సాగు చేసేవారం. ప్రతి ఏడాది గిట్టుబాటు ధర లేక నష్టాలు మిగులుతున్నాయి. దీంతో పసుపు పంట సాగు తగ్గించాం. పసుపు పంట ఏడాదిపాటు సంరక్షించుకోవాల్సిన అవసరం ఉంది..గిట్టుబాటు ధర లేకపోవడంతో సాగు తగ్గిస్తున్నాం.

- సురేష్, చాపాడు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

ప్రజాశక్తి మదనపల్లె అర్బన్

ఈనెల 20న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం సార్వత్రిక సమ్మెకు సంబంధించి సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జిఒ కార్యాల యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో చర్చ లేకుండా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను అమలు కై చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను అడ్డుకునేందుకు దేశంలోని యావత్ కార్మికవర్గం సమ్మె చేయడం ద్వారా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. 13 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వ ర్యంలో నిర్వహించే సార్వత్రిక సమ్మె ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం ధరలకు అను గుణంగా రూ. 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. కార్మిక చట్టాలు బలంగా ఉన్నప్పుడు కూడా కార్మికులకు అరకొరగా మాత్రమే అమలు జరిగేవని చెప్పారు. ఇప్పుడు 44 కార్మిక చట్టాలను రద్దు చేసిన తర్వాత కార్మికులు బానిసల కంటే దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడతారని హెచ్చరించారు. హైర్ అండ్ ఫైర్, ఫిక్సిడ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, అప్రెంటీస్ విధానాల ద్వారా కార్మికుల శ్రమను కార్పొరేట్ యాజమాన్యాలకు దోచి పెట్టేందుకే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే యాజమాన్యాలపై విధించే శిక్షలను తొలగించి, రాజ్యాంగ బద్ధంగా పోరాడే కార్మికులపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టాలను మార్పులు చేస్తున్నారని చెప్పారు. పెట్టుబడిదారి ఆర్థిక సంక్షోభాన్ని సామాన్యులపై, కార్మికులపై బలవంతంగా రుద్దేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పి.రాజేశ్వరి, నాయకులు మధురవాణి, ఐటియుసి కృష్ణమూర్తి, ఐద్వా నాయకులు భాగ్యమ్మ మాట్లాడుతూ లేబర్ కోడ్ రద్దు చేయడం, ఇండియన్ లేబర్ ప్రయిటీకరణను నిలిపివేయడం, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ద్వారా క్రమం తప్పకుండా సంప్రదింపులు జరపడం, నెలవారీ కనీస వేతనం రూ. 26 వేలు, ఉద్యోగుల పెన్షన్ పథకం కింద నెలవారీ పెన్షన్ రూ. 9 వేలు అందించడం సహా పలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే విరాళాలతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి, దాని ద్వారా ఏ పథకం కిందకు రానివారికి నెలకు రూ.6 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, రాజు, కృష్ణప్ప, శంకర్ నాయక్, గౌరీ, ప్రమీల, సుగుణ, ప్రభావతి, అఖిరున్నిష, విజయ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వ్య.కా.స. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు

రేపు డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా : యుటిఎఫ్

సిఐ నుంచి అనుమతి పత్రం తీసుకుంటున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి

విద్యాశాఖ పరిధిలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సోమ వారం డిఇఒ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్ట నున్నట్లు యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్. జాబీర్ తెలిపారు. ఈ మేరకు ధర్నా సంబంధించి స్థానిక అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నుంచి అనుమతి తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ చేపడు తున్న పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ఏ విధమైన స్పష్టమైన జీవోలు లేకుండానే రోజుకో నిబంధనతో చేస్తున్న ఉపాధ్యాయుల సర్దుబాటు తీవ్ర అందోళనకు లోను చేస్తోందన్నారు. వారం వారం ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సమావేశాల్లో సమస్యలు వెల్లడిస్తున్నా ఏ మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయుల్లో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ సమస్యలు, బదిలీలు, ఉద్యోగోన్నతుల సమ స్యలు పరిష్కరించాలని పదే పదే చెబుతున్నా ఏ మాత్రం న్యా యం జరగడం లేదన్నారు. ఉపాధ్యాయుల ఆందోళనను గమ నించి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని పక్షంలోపెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిన్న మండెం , వీరబల్లి మండలాల అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి,నాగార్జున పాల్గొన్నారు.

ఆందోళనకరం

ప్రజా'దృష్టి'

జిల్లాలోని ఇటీవలి పరిణా మాలను పరిశీలిస్తే ఆందోళన కలిగి స్తోంది. ఉమ్మడి జిల్లాకు చెందిన వేలాది మంది ఉపాధి ఉద్యోగులకు నెలల తరబడి వేత నాల చెల్లింపులు చేయకపోవడం, మైనార్టీ రుణాల మంజూరులో అలసత్వం, వరుసగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడం, ఉమ్మడి కడప జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్ నాయకులైన జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ సి.ఎం బలరామిరెడ్డి, రాజంపేట మాజీ ఎంపీ పాలకొండ్రాయుడు మరణించడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం విస్మయాన్ని కలిగించింది. కడప, అన్నమయ్య జిల్లాలకు రూ.126 కోట్లు ఉపాధి హామీ మెటీరియల్ కాంపోండ్ నిధులు విడుదల చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం విస్మయాన్ని కలిగించింది. ఫలితంగా ఉమ్మడి జిల్లా పరిధిలో సుమారు 2,000 మంది ఉద్యోగులకు ఐదు నెలలుగా వేతనాలు చెల్లింపులు నిలిపివేయడం ఆందోళన కలిగిస్తోంది. మొన్నటి వరకు లేబర్ కాంపోండ్ నిధులు విడుదల చేయకపోవడంతో ఎనిమిది వారాలపాటు ఉపాధి కూలీలకు కూలి పడని పరిస్థితి కనిపించింది. లేబర్ కాంపోండ్ నిధులు విడుదలైన అనంతరం మెటీరియల్ కాంపోండ్ నిధులు విడుదల చేయకపోవడం ఉద్యోగులకు వేతన యాతన తప్పడం లేదు. ఇదిలా ఉండగా రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన మైనార్టీ రుణాల మంజూరులో దూదేకుల అనుబంధ కులాలకు అవకాశం కల్పించకపోవడం క్షంతవ్యం కాని నేరం. స్టేట్ మైనార్టీ గెజిట్‌లో ఐదవ నెంబర్‌లో ఉన్న దూదేకుల కులాలకు మైనార్టీ సంక్షేమ పథకాలను వర్తింపజేయకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. మైనార్టీ రుణాల ఆన్‌లైన్ అప్లికేషన్‌లో బిసిబి కేటగిరీలో దూదేకుల కులానికి ఆప్షన్ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. దీనిపై రాష్ట్రప్రభుత్వం స్పందించి సంబంధిత కార్పొరే షన్ ఉన్నతాధికారులపై కఠినచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2008 నుంచి పలు దఫాలుగా దూదేకులకు మైనార్టీ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని సర్క్యులర్లు ఉన్న సంగతి తెలిసిందే. కానీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా మైనార్టీ కోటాలో ఎటువంటి సంక్షేమ పథకాలు మొదలుకుని నామినేటెడ్ ఇతర పదవులు దక్కని నేపథ్యంలో దూదేకులను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఎన్నికల సమయాల్లో దూదేకుల ఓట్ల కోసం రాజకీయాలు చేయడానికి పాలకులకు సమయం ఉంటుందని, అభివృద్ధి ఫలాలను అందించడానికి సమయం ఉండకపోవడం విచారకరం. ఇప్పటికైనా దూదేకుల అను బంధ కులాలకు చెందిన లక్షలాది యువత కళ్లు తెరిచి తమ హక్కులను దక్కించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీంతో పాటు యర్రగుంట్ల, వేంపల్లి ప్రాంతాల్లో వరుసగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడం, వేంపల్లి సమీపంలో చోటుచేసుకున్న ప్రమాదంలో ముగ్గురు యువకులు మరణించడం ఆందోళన కలిగిస్తోంది. ఇదిలా ఉండగా ఉమ్మడి కడప జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్ నాయకులు మరణించడం దిగ్భ్రాంతికి గురి చేసింది. రాజంపేట మాజీ ఎంపీ పాలకొండ్రాయుడు, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ సిఎం బలరామిరెడ్డి మరణించడం దిగ్భ్రాంతికి గురి చేసిందని చెప్పవచ్చు.

-ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-రాయచోటి

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల రాయచోటి బాలుర పాఠశాలలో ప్రవేశ దరఖాస్తులు ఆహ్వానం ఆహ్వానిస్తున్నట్లు ప్రధానాచార్యులు వెంకటేశ్వరనాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 3 వ తరగతి (ప్రవేశతరగతి ఎస్ టి-32 మొత్తం సీట్లు 40), బ్యాక్ లాగ్ ఒసి-1 బిసి-2, ఎస్‌సి-4వ తరగతి నుంచి 9 వతరగతి వరకు బర్తీ చేయుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తునకు ఈనెల 20 వరకు గడువు ఉందని తెలిపారు. రాయచోటి సంబేపల్లి, చిన్నమండెం, గాలివీడు మండలాల విద్యార్థుల తల్లిదండ్రులను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాక్ లాగ్ ఖాళీలను కేవలం ఎస్‌టి విద్యార్థులతో మాత్రమే నింపబడునని తెలిపారు. దరఖాస్తులను లాటరీ పద్ధతి ద్వారా చేపడతాయని తెలిపారు.వివరాలకు 9441146908, 9676293501 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

విద్యాలయానికి బీరువాలు వితరణ

ప్రజాశక్తి-పీలేరు

1978-79 పదవ తరగతి పూర్వ విద్యార్థుల బ్యాచ్ తాము చదువుకున్న విద్యాల యానికి రెండు బీరువాలు వితరణ చేశారని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ నటరాజన్ తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు సమావేశమైన నాటి విద్యార్థులు తమ గుర్తుగా పాఠశాలకు రూ.25,000 విలువచేసే రెండు బీరువాలు అందచేశారు. ఈ సందర్భంగా నటరాజన్ మాట్లాడుతూ 45 ఏళ్ల తర్వాత మిత్రబృందం సమావేశమై తమ గుర్తుగా విద్యాలయానికి ఇలాంటి బహుమతులు అందివ్వడం సంతోషించేదగ్గ విషయమని అన్నారు. అలాగే ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన తమ మిత్రుడు రాచపల్లి శ్రీనివాసులును ఘనంగా సన్మానించి, సత్కరించి మిత్రులు ప్రేమ, అభిమానం, ఆప్యాయతలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత శ్రీనివాసులు సహ మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో కోడి వాసుదేవ రెడ్డి, మిన్నంరెడ్డి రమేష్ రెడ్డి, ముచెర్ల శ్రీనివాసులు, దేవేంద్ర రెడ్డి, దామోదర్ రెడ్డి, మధుసూదన రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ గుప్త, రవిచంద్ర, సురేంద్ర రావు, మస్తాన్, చెంగల్రాయులు, గిరిధర్, మల్లికార్జునరెడ్డి, ఉత్తమరెడ్డి, చెంగయ్య, బ్రహ్మానంద రెడ్డి, శ్రీరాములు, ప్రభాకర్, ఎర్రయ్య, పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బీరువాలు వితరణ చేస్తున్న పూర్వ విద్యార్థులు

ప్రతినెలా షాకే!

- తగ్గని విద్యుత్ ఛార్జీల భారం
- భారమవుతున్న అదనపు ఛార్జీలు
- 6 నెలల నుంచి ఇదే తంత
- ఇంకెన్నాళ్లు ఈ భారమంటున్న వినియోగదారులు

సామాన్య ప్రజలకు మినహాయింపు ఇవ్వాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వేసవి కాలం రావడంతో విద్యుత్ వాడకం అధికమైంది. ఒకపక్క ఎండలు.. మరోపక్క విద్యుత్ ఛార్జీలు మోత ప్రజలకు భారమవుతున్నాయి. ఆరు నెలలుగా ఇదే తంతు, ఇంకెన్నాళ్లు ఈ భారం అంటూ వినియోగదారులు వాపోయతున్నారు. సామాన్య ప్రజలకు అదనపు ఛార్జీలు మినహాయింపు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. విద్యుత్ ఛార్జీల భారం మోయలేక జనం అల్లాడిపోతున్నారు. ఆరు నెలల నుంచి ఎఫ్‌టిపిసిఎ ఛార్జీలతో జనం బెంబేలెత్తు తున్నారు. కరెంట్ ఛార్జీలు పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని ఎఫ్‌పిపిసిఎ పేరుతో 68 శాతం పైగా అదనపు ఛార్జీల మోత మోగిస్తున్నారు. ఛార్జీలు పెంచకుండా అదనపు రుసుముల భారం పడడంతో వినియోగదారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గత ప్రభుత్వం తప్పిదమంటూ కూటమి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుంది. ఈ భారమంతా కూటమి ప్రభుత్వానిదేనంటూ వైసిపి తీవ్ర విమర్శలు చేసుకుంటూ జనాల నెత్తిన భారాలు మోపి ఇరుపార్టీలు ఒకరిపై ఒకరు బురద చల్లుకునే పరిస్థితి నెలకొంది. వాడుకున్న విద్యుత్‌కు వస్తున్న బిల్లులకు ఏమాత్రమూ సంబంధం లేకుండా ఉండడంతో జనాలు లబోదిబోమ ంటున్నారు. రూ.895 కరెంటు బిల్లులో ఫిక్స్ ఛార్జీలు రూ .30, కస్టమర్ ఛార్జీలు రూ .45, ఎఫ్‌పిపిసిఎ రూ . 406 (వై22.7.10), ఎఫ్‌పిపిసిఎ. రూ.49 (2023, 07), ఎఫ్ పిపిసిఎ. రూ.44 (2025. 04), ట్రూ అప్ ఛార్జీలు రూ. 39 ఇలా అదనపు ఛార్జీల భారం రూ.582 ఉన్న పరిస్థితి నెలకొంది. 102 యూనిట్లకు బిల్లు రూ. 313 బిల్లు వస్తే అదనపు ఛార్జీలు రూ .582 జనం నెత్తిన రుద్దిన దుస్థితి కొనసాగుతోంది. జిల్లాలో 12 లక్షలకు పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో మూడొంతుల విద్యుత్ కనెక్షన్లు సామాన్య ప్రజానీకానికి సంబంధించినవే. గత సంవత్సరం నవంబర్ నెల నుంచి అదనపు కరెంటు బిల్లులతోనే జనం తీవ్ర ఆందోళన చెందగా మే బిల్లులు మరింత షాక్ కొడుతున్న పరిస్థితి నెలకొంది. డిసెంబర్ నెలలో ఎఫ్ పిపిసిఎ (ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేస్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్) ఛార్జీలు రెండు ఉండగా, జనవరి, ఫిబ్రవరి నెలలో ఎపిఫ్‌పిసిఎల భారాలు మరింత పెంచారు. దీంతో బిల్లులు మోతమోగుతున్న పరిస్థితి నెలకొంది. 2022-23,2023-24 సంవత్సరాలకు సంబంధించి విద్యుత్ పంపిణీలో అదనపు ఖర్చుల పేరుతో జనాలపై విద్యుత్ బిల్లుల బాదుడు తారాస్థాయికి చేరింది. విద్యుత్ బిల్లులో సగానికి పైగా అదనపు ఛార్జీల భారమే ఉంటుంది. గత వైసిపి పాలనలో ఏడుసార్లు అదనపు ఛార్జీల భారం వడ్డించగా, కూటమి ప్రభుత్వం వచ్చిన 11 నెలలో నవంబర్ నుంచి ఆరు సార్లు అదనపు ఛార్జీల భారం మోపుతుంది. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూ చెప్పుకుంటూ వచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ వరుస విద్యుత్ ఛార్జీల వడ్డన సాగిస్తోంది. ఇంకా ఎన్ని మాసాలు ఇలా అదనపు ఛార్జీలు వేస్తారో అర్థం కాని అయోమయంలో ప్రజలు ఉన్నారు. ప్రస్తుతం ఎండ పెరగడంతో విద్యుత్ వాడకం మరింత ఎక్కువ అవకాశం ఉంది. వచ్చే నెలలో కరెంట్ అదనపు ఛార్జీలతో ఎంత కరెంట్ బిల్లు వస్తుందో అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారు.

ఈ నెల కరెంట్ బిల్లు

ఎఫ్‌పిపిసిఎ, ట్రూ అప్ సర్దుబాట్లు

ఎఫ్‌పిపిపె, ట్రూ ఆప్ విద్యుత్ ఛార్జీల బిల్లు కన్నా 62 శాతం పైగా వేస్తున్నారు. ఈ అదనపు ఛార్జీల పేరుతో ప్రభుత్వం జనాలను పీల్చిపిప్పి చేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంక్షేమ పథకాల పేరుతో ఇచ్చినట్లే ఇచ్చి.. ఇతర రూపాల్లో గుంజుకుం టున్నారన్న చర్చ జరుగుతున్నాయి. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఇక నుంచి అదనపు ఛార్జీల భారాన్ని ఏ నెలకు ఆ నెలలో వసూలు చేయాలన్న ఆలోచన సైతం విద్యుత్ శాఖ, ప్రభుత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది.

దుకాణదారులకు అధిక బిల్లు..

దుకాణాలకు స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల అధికం బిల్లు వస్తుందని దుకాణ యజమానులు అంటున్నారు. పాత మీటర్లు ఉన్నప్పుడు బిల్లు తక్కువ వచ్చేదని స్మార్ట్ మీటర్లు బిగించిన తర్వాత అధిక స్పీడ్ పెరిగి అధిక యూనిట్లు రావడంతో బిల్లు కూడా ఎక్కువగా వస్తుంది. దీనికి తోడు అదనపు ఛార్జీలు మరింత భారంగా మారాయి.

- ప్రభాకర్, వ్యాపారి, పులివెందుల

అదనపు భారం ఇంకెన్నాళ్లో..

ఆరు మాసాల నుంచి అదనపు ఛార్జీలు విధిస్తున్నారు. ఇదే పరిస్థితి ఇంకెన్నాళ్లు ఉంటుందో. ఇప్పటికైనా ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని తక్కువ వినియోగం ఉన్నవారికి అదనపు ఛార్జీల భారాన్ని మినహాయించి విద్యుత్ భారాన్ని తగ్గించాలి.

- గోపాల్ రెడ్డి, చిరు ఉద్యోగి, పులివెందుల

విద్యుత్ వాడకానికన్నా బిల్లు ఎక్కువ

విద్యుత్ వాడకం తక్కువైనా కూడా కరెంటు బిల్లు మాత్రం అధికంగా వస్తుంది. మీటర్ తిరిగితే వచ్చే బిల్లు కన్నా అదనంగా ఛార్జీలు వేయడం వల్ల బిల్లు రెట్టింపు అవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి పేదలకు బిల్లు భారాన్ని తగ్గించాలి

- మైసూరా రెడ్డి , గృహ వినియోగదారుడు, పులివెందుల.

ఛార్జీల మోత తగ్గించాలి

కూలీ పనికి పోయి ఇంటి అద్దె కట్టలేని పరిస్థితి. దీనికి తోడు అదనపు విద్యుత్ ఛార్జీలు భారంగా మారుతున్నాయి. ఎక్కువ బిల్లు వచ్చే వారిపై అదనపు ఛార్జీలు విధిస్తే బాగుంటుంది.కానీ తక్కువ బిల్లు వచ్చే వాళ్లపై కూడా విధించడం వల్ల పేదలకు మరింత భారం పడే అవకాశం ఉంది. ప్రభుత్వం 200 యూనిట్ల వరకు పేదలకు ఉచితంగా విద్యుత్ ఇస్తామని చెప్పి ఇప్పుడు అదనపు చార్జీల భారం మోపడం ప్రజలను మోసం చేసినట్టే.

- భవాని , వ్యవసాయ కూలీల పులివెందుల

కాన్పు అయిన మహిళకు ఆర్థిక సాయం చేస్తున్న సుబ్రహ్మణ్యస్వామి

మహిళలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పుల్లంపేట

ఒబులవారిపల్లి మండల పరిధిలోని ముక్కావారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన పేద మహిళకు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమ ఛైర్మన్ సుబ్రహ్మణ్యస్వామి ఆర్థిక సాయం అందించారు. తల్లీబిడ్డ ఆరోగ్య సంరక్షణకు పోషకాహారం కోసం ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. పేద మహిళలు ఎవరైనా ప్రసవించిన ఆర్థికంగా ఇబ్బందులకు ఎదుర్కొంటుంటే తమకు సమాచారం అందించాలని అటువంటి వారికి ఆర్థిక సాయం చేసేందుకు ముందుకువస్తామని చెప్పారు. అనంతరం డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో సుఖ ప్రసవం జరుగుతుందని, గర్భిణులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు చేయించు కోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించే వారికి ప్రభుత్వం కూడా ప్రోత్సాహాలు అందిస్తుందని తెలిపారు.

సెమిస్టర్ ఫలితాలలో 'ఆదిత్య' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఎస్‌వి యూనివర్శిటీ శుక్రవారం విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాలలో పట్టణంలోని ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బిఎస్‌సిలో 100శాతం, బికాంలో 86శాతం, ఉత్తీర్ణతతో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ లో జి.కౌసల్య 90 శాతం మార్కులు, బిఎస్‌సిలో ఎస్.సుబ్రహ్మణ్యం 87.5శాతం మార్కులు సాధించారు. కామర్స్ సబ్జెక్ట్ లో ఆరుగురికి, మ్యాథమాటిక్స్ లో నలుగురికి, స్టాటిస్టిక్స్ సబ్జెక్టులో ఒక్కరు వందకు వంద మార్కులు సాధించి సత్తా చాటారని కొనియాడారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ బి.రాజేంద్ర నాయక్, అధ్యాపకులు అభినందించి, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రజలకు భోజనాన్ని అందిస్తున్న జగన్‌మోహన్‌రాజు

అన్నదానం గొప్పది :'చమర్తి'

ప్రజాశక్తి-వీరబల్లి

అన్నదానం గొప్పదని టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని గుర్రప్పగారిపల్లి గ్రామంలో జరిగిన శ్రీ చిన్న గంగమ్మతల్లి జాతరకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, టిడిపి నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. చమర్తి జగన్మోహన్‌రాజు ఆలయ మర్యాదలతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌వి మోహన్‌నాయక్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

డాక్టర్ పూల వెంకటరమణ ఆధ్వర్యంలో..

మదనపల్లి అర్బన్ : అన్నదానం గొప్పదని మాజీ జిల్లా వైద్యశాలల సమన్వయ అధికారి డాక్టర్ పూల వెంకటరమణ అన్నారు. తన తండ్రి పూల గంగులప్ప 14వ వర్ధంతి సందర్భంగా స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి కుటుంబ సభ్యులు, ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది సుమారు 400 మందికి పైగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో పూల కల్యాన్, పూలబిందుదీప్ తేజ్, పూల బిపిన్‌తేజ్, ఇండస్ట్రియల్ అధికారి దేవర శంకరప్ప, పుల్లయ్య పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న రాజకీయ ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు

భారత సైనికులకు జేజేలు

ప్రజాశక్తి-నందలూరు

మన భారతదేశం ఆపరేషన్ సిందూర్ మొదలు పెట్టిన సందర్భంగా మన దేశానికి , మన సైనికులకి మద్దతుగా జేజేలు పలుకుతూ, వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ శనివారం సాయంత్రం అరవపల్లి కృష్ణ మందిరం దగ్గర నుంచి అంబేద్కర్ సర్కిల్ బస్టాండ్ వరకు మన దేశ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రారంభం కాగానే పోలీసులు అడ్డుకున్నారు. ఈ ర్యాలీ వల్ల ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఉండదని, శాంతి యుతంగా నిర్వహిస్తామని ర్యాలీ నిర్వాహకులు తెలపడంతో పోలీసులు అనుమతి ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్య నారాయణ, అమ్మవారి శాల ఆలయ అధ్యక్షులు ఎంబలూరు నరసింహ, టిడిపి నాయకులు మోడపోతులరాము, ముమ్మడిశెట్టి రమేష్, ఉప్పుశెట్టి సుధీర్, గంధం గంగాధర్, నారపు శెట్టి శివయ్య, సురేష్, సుబ్బ నరసయ్య, జనసేన నాయకులు గురువిగారి వాసు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల వద్ద బాలుడికి పాముకాటు

ప్రాణాపాయం లేదన్న వైద్యులు.. ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి - పెద్దముడియం :మండల పరిధిలోని చిన్న పసుపుల గ్రామంలో హేమపూజిత్ రెడ్డి అనే బాలుడు పాము కాటుకు గురయ్యాడు. చిన్నపసుపుల గ్రామానికి చెందిన హరినాథరెడ్డి ఆయన భార్య ఉపాధి కూలీలు. ఈ క్రమంలో వారు పనికి వెళుతూ.. వేసవి సెలవులు కావడంతో ఇంటి వద్ద ఉన్న తమ 12 ఏళ్ల కుమారుడు హేమ పూజిత్‌రెడ్డిని వెంట బెట్టుకుని పనికి వెళ్లారు. వారు పనిలో నిమఘ్నమై ఉండగా.. బాలుడు పక్కనే ఉన్న చిన్న వంకలోకి దిగాడు. అక్కడే ఉన్న నీటిపాము కాటు వేసింది. వెంటనే బాలుడ్ని జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు చికిత్స చేసి ప్రాణాపాయం లేదని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

ఘనంగా త్యాగరాజు ఆలయ విగ్రహప్రతిష్ఠాపన

ప్రజాశక్తి - వేంపల్లె : స్థానిక గాండ్ల వీధిలో (ఆర్టీసీ బస్టాండ్ పక్కన) వెలసిన త్యాగరాజు నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టాపన శనివారం నుంచి ప్రారంభమైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం అఖండ దీపారాధన, కలశస్థాపన, మహాగణపతి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 11న ఆదివారం పూజలు, గ్రామోత్సవం, 12న విగ్రహ ప్రాణ ప్రతిష్ట, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం తదితర కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు ఉర్దూ షాదీఖానా కల్యాణ మండపంలో గొప్ప నాదస్వర కచేరి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

'ఉపాధి'లో కనీస వసతులు కరువు

పని ప్రదేశంలో మస్టర్‌లో హాజరు వేయని సిబ్బంది

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండల కేంద్రం లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ దొర్రిచెరువులో ఉపాధిహామీ పథకంలో కూలీలకు పని చేసే ప్రదేశంలో వసతులు కరువయ్యాయి. తీవ్రమైన ఎండలకు నీడ ఏర్పాటు చేయకపోవడంతో ఎండ వేడిమికి కూలీలు తీవ్ర ఇబ్బ ందులకు గురవుతున్నారు. కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయడం లేదని, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయకుండా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సోమవారం పని ప్రారంభమైనప్పటికీ మస్టర్లలో హాజరు వేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని కూ లీలు ఆరోపిస్తున్నారు. పని ముగిసిన తర్వాత ఫొటో క్యాప్చర్ కోసం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఎండలకు వేచి చూడాలని పరిస్థితి నెలకొందని, సంబంధిత సిబ్బం ది నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి ఎండ వేడిమి నుంచి తట్టుకునేందుకు టెంట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఎపిఒ డిల్లీ బాబును వివరణ కోరగా ప్రస్తుతం టెంట్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాలేదని ఈనెల 15వ తేదీ లోపల టెంట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు


మస్టర్‌లో హాజరు వేయని సిబ్బంది

దొర్రి చెరువులో కూలీలు పనిచేస్తున్న ప్రదేశాన్ని సందర్శించి సౌకర్యాలు ఏర్పాట్లపై ఆరా తీసినందుకు టౌన్ పరిధిలోని ఫీల్డ్ అసిస్టెంట్ ప్రజాశక్తి విలేకరిపై దుర్భాషలాడి దాడికి ప్రయత్నించారు. తమ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే పనులు ఎవరు తనిఖీ చేసినా సహించేది లేదని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని డ్వామా పీడీకి చరవాణి ద్వారా ఫిర్యాదు చేయగా ఫీల్డ్ అసిస్టెంట్ విచారించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి : 'ముక్కా'

సిసి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న రూపానందరెడ్డి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే తమ లక్ష్యమని కుడా ఛైర్మన్ ముక్కా రూపా నందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. మండలంలోని బుడిగుంటపల్లి గ్రామంలో సిమెంట్‌రోడ్డు, తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి సిసిరోడ్లు, మంచినీటి సదుపాయాలు, డ్రెయినేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో సగానికి పైగా సిసి రోడ్లు పూర్తయ్యాయని తెలిపారు.ఇది కేవలం ఒక ప్రారంభం మాత్రమే ననిి ముందు మరిన్ని పనులు జరుగుతాయని పేర్కొన్నారు.ఈ ప్రయా ణంలో రూపానంద రెడ్డి వంటి నాయకులు అండగా ఉండటం వల్లే మనం ఇంత వేగంగా ముందుకు సాగగలుగుతున్నామని అన్నారు. మీరు ఇచ్చిన ఆదరణతో రాబోయే రోజులలో మన నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సూరప రాజు సుబ్బరాజు, డి.కృష్ణంరాజు, జయప్రకాష్, కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి, గిరిధర్‌నాయుడు, శివ,ముని పెంచల్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డిపాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: సిఐ

ప్రజాశక్తి-కలకడ

ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కలకడ సిఐ గురునాథ పేర్కొన్నారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ బాటవారిపల్లి సమీపంలో చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై ఎస్‌పి ఆదేశాల మేరకు తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించినట్లు తెలిపారు.హెల్మెట్ ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి అనే నినాదంతో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలన్నారు.హెల్మెట్ ధరించడం వల్ల తలకు గాయం కాకుండా కాపాడుకోగలుగుతామని దానివల్ల తల లోపల ఉన్న మెదడు సక్రమంగా ఉన్నప్పుడే శరీర భాగాలన్నీ పనిచేస్తాయని సూచించామన్నారు. ఒకవేళ ప్రమాదం జరిగినప్పుడు తలకు గాయం కాకుండా హెల్మెట్ ఉన్నప్పుడే ప్రాణానికి హాని జరిగే పరిణామాలు తక్కువగా ఉంటాయని అన్నారు. కార్లలో ప్రయాణించేవారు తప్పక సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. ఇకపై ఎవరైనా హెల్మెట్ ధరించకపోతే వారికి ప్రభుత్వం విధించిన అపరాధ రుసుం వేయడమే కాకుండా, కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రామాంజనేయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులతో మాట్లాడుతున్న సిఐ గురునాథ

అమ్మకు చేద్దాం పాదాభివందనం

అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు పాదాలు కడుగుతున్న పిల్లలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో శనివారం అమ్మకు వందనం కార్యక్రమాన్ని ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. గజ్జలకుంట అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఒ సుజాత ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు తల్లుల ద్వారా ఆశీర్వాదం అందించి, పిల్లల పెంపకం గురించి వివరించారు. తల్లిదండ్రులలో మార్పు తీసుకురావాలని, పిల్లల క్రమశిక్షణ విధా నం అన్నింటిని తల్లులకు వివరించారు. ప్రీస్కూల్ పిల్లలందరూ కూడా అంగన్వాడీ కేంద్రంలో చేర్పిం చాలని, వారికి తగిన ప్రీస్కూల్ మెటీరియల్స్ అందిస్తామని తెలిపారు. పిపి1, పిపి-2, వర్క్ బుక్స్ అన్ని పిల్లలకి ఇచ్చి రాపించడం జరుగుతుందని తెలిపారు. పిల్లల చేత అమ్మబొమ్మలు వేయించి అందులో రంగులతో తీర్చిదిద్దడం వంటి కార్యక్రమాలతో పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని చెప్పా రు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను దగ్గరలోని అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని సూచించారు.

రామాపురం : ప్రతి ఒక్కరికి తల్లి తొలి గురువు అని ఆమె పాదాభివందనం చేద్దామని మండల ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హుసేనమ్మ, పద్మజరాణి, సుజాత పేర్కొన్నారు. శనివారం రామాపురం సెక్టర్ పరిధిలోని హసనాపురం పంచాయతీ పప్పిరెడ్డిగారిపల్లెలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హుస్సేనమ్మ ఆధ్వర్యంలో, గువ్వల చెరువు సెక్టార్ పరిధిలో పద్మజారాణి ఆధ్వర్యంలో, కసిరెడ్డిగారి పల్లె చిట్లూరు సెక్టార్ పరిధిలో సుజాత ఆధ్వర్యంలో, చిట్లూరు కస్పా అంగన్వాడీ కేంద్రాల్లో తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రాణి జీవితంలో తల్లి పాత్ర ముఖ్యమైందని అన్నారు. సమాజంలో తల్లులు తమ బిడ్డల కోసం పడుతున్న ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనూష శోభన రాజేశ్వరి ఆయాలు తల్లులు అంగన్వాడి విద్యార్థులు పాల్గొన్నారు.

వైజిఆర్ ట్రస్ట్ సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి వైజిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఎనలేనివని హిమకుంట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల వ్యాప్తంగా పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం నగదు ప్రోత్సాహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 8 ప్రభుత్వ పాఠశాలల 27 మంది విద్యార్థులకు, మరో ఇద్దరు పేద విద్యార్థులకు రూ.94 వేలు అందజేయడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వైజిఆర్ చారిటబుల్ ట్రస్టు ముందుకు రావడం శుభపరిణామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంది పేద విద్యార్థులకు అండగా నిలవాలని కోరారు. మండలంలోని నంద్యాలపల్లెకు చెందిన వైజిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఎర్రనాగు శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతికి తమ ట్రస్ట్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో ట్రస్టు ఆధ్వర్యంలో మరింతమంది పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలన్నదే తమ లక్ష్యం అన్నారు. గత ఏడాది ట్రస్టు ఆధ్వర్యంలో సేవలు ప్రారంభించామన్నారు. మొదటి ఏడాది కేవలం 8 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చామన్నారు. ఈ ఏడాది మరో ఇద్దరు గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు రూ.పదివేలు చొప్పున అందజేశామని వివరించారు. కార్యక్రమంలో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

18న లాసెట్‌పై అవగాహన

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఈనెల 18న లాసెట్ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జనవిజ్ఞాన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ శివారెడ్డి, సునీత శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జన విజ్ఞాన వేదిక, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో లాసెట్ అవగాహన సదస్సును ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 18న ఆదివారం స్థానిక శివాలయం పక్కన నందిని క్లాత్ మార్కెట్లో జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సదస్సుకు లాసెట్ రాసేవారు ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోదలచిన వారు 94413 25909కు కాల్ చేసి పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. లాసెట్ రాసే విద్యార్థులకు అవగాహన సదస్సు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. అవగాహన సదస్సులో పాల్గొని అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చున్నారు.

సైనిక నియామకాల్లో నిబంధనలు సడలించాలి

ప్రజాశక్తి - కడప : అగ్ని వీర్ సైనిక నియామకాల్లో నిబంధనలు సడలించాలని వైఎస్ఆర్ జిల్లా డిసిసి అధ్యక్షులు విజయ జ్యోతి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తొలుత సింధూర్ యుద్ధంలో అమరులైన మురళి నాయక్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో యుద్ధ వాతావరణం నెలకొనడానికి పహల్గాం ప్రాంతంలో చోటుచేసుకున్న ఉగ్రచర్యలేనన్నారు. అగ్నివీర్ నియామకంలో నిబంధన సవరించి గతంలో మాదిరిగా నియామకాలు జరిపినట్లైతే యువకుల ముందుకు వస్తారని చెప్పారు. ఈనెలలో నిర్వహించాల్సిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు రద్దు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 12న వైఎస్ షర్మిల జిల్లా పర్యటన ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో రద్దు చేసుకున్నట్లు సమా చారం అందిందన్నారు. సమావేశంలో కమలాపురం సమన్వయకర్త అశోక్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫిక్ ఖాన్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు రహమతుల్లా ఖాన్ పాల్గొన్నారు.

ఇరుదేశాల నిర్ణయం శుభదాయకం

ప్రజాశక్తి - ఖాజీపేట : భారత్, పాకిస్తాన్ దేశాలు యుద్ధం విరమిస్తున్నట్లు ప్రకటించడం శుభదాయకమని, అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఇరుదేశాల సఖ్యతకు కృషి చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కడియాల మహమ్మద్ ఫయాజ్ పేర్కొన్నారు. శనివారం ఖాజీపేటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశాల మధ్య స్నేహభావం, సత్సంబంధాలు కొనసాగినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఐక్యతతోనే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

అంధుల ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణంలోని అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాత్రికేయుడు గుంట కృష్ణకుమార్ (కిట్టు) తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయుడు గుంట వెంకటసుబ్బయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా శనివారం అన్నదానం చేశారు. తన తండ్రి కూడా సామాజిక సేవ చేసుకుంటూ ఉపాధ్యాయ వృత్తిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అన్నదాన కార్యక్రమం చేపట్టామని కృష్ణకుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గుంట విజయమ్మ, గుంట మధుసూదన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మురళీనాయక్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మనోహర్‌నాయుడు

జవాన్ మురళీనాయక్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

వీర జవాన్ మురళీనాయక్ త్యాగం వృధా కాదని బి.కొత్తకోట మండలం బావగారు పల్లికి చెందిన మనోహర్ నాయుడు కుటుంబం పేర్కొంది. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు వెళ్లి మురళినాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరమరణం పొందిన జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. తమ కొడుకులు ఇద్దరినీ దేశ రక్షణ కోసం పంపించామని తెలిపారు. భారతదేశ ప్రజలందరూ మురళీనాయక్‌తో పాటు అమరులైన వీర జవాన్లకు సలాం చేస్తున్నారన్నారు. **సుండుపల్లి :** మండలం చిన్నగొల్లపల్లె గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ రామ జయచంద్ర ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన జవాన్ మురళినాయక్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. దేశ సరిహద్దుల్లో శత్రువు మూకలతో పోరాడి మృతి చెందడం భాదకరమని అన్నారు. దేశ రక్షణకు తన ప్రాణాలను వదిలారని అన్నారు. భారతదేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతాయని అన్నారు. కార్యక్రమంలో నివాళులర్పించిన లగ్గిశెట్టి బాబు, బస్సా వెంకటరమణ, వడతల జగన్మోహన్ రెడ్డి, విజయ్ కుమార్, విశ్వనాథ్, వెంకటేష్, నేతి రామ్మోహన, బసగాని రాజశేఖర్,రెడ్డిచర్ల రామ్ మోహన్ విజయ్‌శేఖర్ పాల్గొన్నారు.

12న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-రామపురం

ఈనెల 12న స్థానికప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కడపకు చెందిన సాయి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్యం అందించాలన్న సంకల్పంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని మారుమూల గ్రామాల పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయిస్తా మన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజానికం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతులకు పశుదాణాను అందిస్తున్న జయచంద్రారెడ్డి

50 శాతం సబ్సిడీతో పశువుల దాణా

ప్రజాశక్తి-ములకలచెరువు

మండల కేంద్రంలోని పశువైద్యశాలలో శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి చేతులమీదుగా పాడి రైతులకు 50శాతం సబ్సిడీతో పశువుల దాణాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాడి రైతులకు సబ్సిడీ ద్వారా విభిన్న రకాలుగా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని, వాటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.కల్యాణ్ వెంకటేష్ ప్రాంతీయ వైద్యశాల బురకాయల కోట, పిటిఎం మండల పశువైద్యాధికారి డాక్టర్ విక్రమ్ రెడ్డి, ములకలచెరువు పశు వైద్యాధికారి డాక్టర్ బి.నివేదిత, జిల్లా కార్యదర్శి ఎర్రగుడి సురేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కెవి.రమణ, సర్పంచ్ మనోహరమ్మ కేశవరెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

గండిలో పూజలు పునఃప్రారంభించాలి

ప్రజాశక్తి - చక్రాయపేట

గండి వీరాంజనేయ స్వామి దేవాలయ మూలవిరాట్‌కు ఉత్తరాయణ పుణ్యకాలంలోనే జులై 15లోపు పూజలు పునఃప్రారంభించాలని పిసిసి అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి సూచించారు. కాంగ్రెస్ నాయకులు, కమిటీ ఛైర్మన్, సభ్యులు, ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులతో కలిసి శనివారం తులసిరెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలవిరాట్ తప్ప మిగతా నిర్మాణాలన్నిటిని పునర్నిర్మించాలని ప్రభుత్వం రూ.28కోట్లు అయిదేళ్ల క్రితం మంజూరు చేసిందన్నారు. అయినా పనులు ప్రారంభం కాలేదన్నారు. మూల విరాట్టుకు కాకుండా బాలాలయంలోనే పూజలు జరుగుతున్నాయన్నారు. కొన్నాళ్లు పనులు నత్త నడకన సాగాయన్నారు. ప్రస్తుతం పనులు పూర్తయినా అధికార కూటమి నాయకులకు తీరిక దొరక్క ప్రారంభానికి నోచుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ కావలి కృష్ణతేజ, ఇఒ వెంకట సుబ్బయ్య, దేవస్థాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, కాంగ్రెస్ పులివెందుల నియోజకవర్గం సమన్వయ కర్త ధ్రువకుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, డాక్టర్ సుబ్రమణ్యం, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, బద్రి, వేమయ్య, రాజు, రమణ, వేమారాజా, చందూ, సాయి, నాగార్జున, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

19 నుంచి హనుమజ్జయంతి

ప్రజాశక్తి - చక్రాయపేట : రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన గండి క్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు హనుమజ్జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. ఆ మేరకు పుష్పాలంకరణ వితరణ చేసిన టిడిపి మండల ఇన్‌ఛార్జి తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డికి శనివారం ఇఒ వెంకటసుబ్బయ్య ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్వరరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు, గండి దేవస్థాన సిబ్బంది షరీఫ్, ఎద్దుల చంద్ర, గండి దేవస్థాన మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, టిడిపి కార్యకర్తలు పరమేశ్వర, రమణారెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో మెగా డిఎస్‌సి ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - చాపాడు : బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మెగా డిఎస్‌సి పరీక్ష నిమిత్తం ఆన్‌లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇస్తున్నారని చిన్నగురువలూరు బిసి వసతి గృహ అధికారి నాగకుమార్ తెలిపారు. టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్)పరీక్షలో అర్హత సాధించిన కడప జిల్లా వాసులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. మెగా డిఎస్‌సి ఆన్‌లైన్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేయు వారు టెట్ పరీక్షలో అర్హత సాధించిన మార్కుల పత్రం, స్థానికత పత్రం, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు జతపరచి బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

గర్భిణులకు టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి - గోపవరం

గర్భిణులు, చిన్నారులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య పేర్కొన్నారు. బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంతరాజుపురం సచివాలయం, గుండంరాజుపల్లి ఎస్‌టి కాలనీ వాసులకు శనివారం అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిసిల్ అని మియా, రీప్రొడక్టివ్, చైల్డ్ హెల్త్ , ప్రధానమంత్రి జననీ యోజన, కిషోరి వికాస్‌లో భాగంలో తల్లికి వందన, గర్భిణులకు, చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని చెప్పారు. గిరిజనులైన జనాభాలో సీక్సెల్ అనీమియా ఏర్పడే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తల కోసం ప్రభు త్వం వారు రాపిడ్ టెస్టు నిర్వహిస్తున్నాని పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎఎన్ఎం వాణిశ్రీ,స్వాతి అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.